క్లుప్తంగా

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు



అవగాహన కల్పిస్తున్న ధనశ్రీ

జి.సిగడాం: సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు సాధించవచ్చని సెంచూరియన్ విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ విద్యార్థి వడగ ధనశ్రీ కోరారు. ఆదివారం దాలెమ్మ రాజువలసలో సేంద్రియ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్మీకంపోస్టుతోపాటు పచ్చిరొట్ట ఎరువులు, వేప పిండి, ఇతర ప్రాంతాల నుంచి సారవంతమైన మట్టిని తెచ్చి పంటపొలాల్లో వేయాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువుల వల్ల భూములు చౌడుబారిపోయాయని చెప్పారు. సేంద్రియ ఎరువులు వాడితే భూములు సారవంతమవుతాయని తెలిపారు.

పెద్దబరాటంవీధిలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని పెద్దబరాటంవీధిలో సీతారాముల ఆలయం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో బరాటం రాము, సాయి, ధర్మారావు, మోహనరావు, రామమందిర ప్రతినిధులు పాల్గొన్నారు.

యువత సమైక్యంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ ఎల్.సన్యాసినాయుడు

గార: యువత సమైక్యంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని శ్రీకాకుళం ఒకటో పట్టణ సీఐ ఎల్.సన్యాసినాయుడు అన్నారు. ఆదివారం అంపోలులో స్థానిక యువకులతో మాట్లాడారు. ఇటీవల అంపోలు గ్రామదేవత ఉత్సవ సమయంలో యువత సహకారం బాగుందని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని, అదే సమయంలో వివాదాలకు దూరంగా ఉండాలన్నారు. అంపోలు పెద్ద గ్రామమని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు యువత సహకరించాలన్నారు. ఎస్సై ఎం. మధుసూదనరావు మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్, చెడు అలవాట్లకు లోను కాకూడదని, దీని వల్ల ఇబ్బందులు ఏర్పడతాయన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కిరణ్

లావేరు: మండలంలోని పెదలింగాలవలసకు చెందిన వలంటీరు వాళ్లే మంగమ్మ కుమారుడు ఆదివారం అనారోగ్య సమస్యతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదివారం వలంటీరు కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ వాళ్లే దాలినాయుడు, నాయకులు లుకలాపు అనిల్‌కుమార్, లుకలాపు సుధీర్, బొబ్బాది ఈశ్వరరావు, లుకలాపు చిన్నశ్రీను, వాళ్లే జగ్గారావు, బొబ్బాది పారంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కవి కిరణాలు పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో శ్రీకాకుళం సాహితీ చైతన్యకిరణాల అధ్యక్షుడు ఉమాకవి 'బ్రహ్మోత్సవ కవి కిరణాలు' పేరిట శ్రీవేంకటేశ్వరస్వామి వైభవంపై రాసిన కవితా నీరాజనాల పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో శ్రీశ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరిగింది. అంతకుముందు కవితా నిలయం వ్యవస్థాపకులు ఈవేమన, జంధ్యాల శరత్‌బాబులను నిర్వాహకులు సత్కరించారు.



లావేరు: రామునిపాలెంలో ఇళ్లకు స్టిక్కర్లు అంటిస్తున్న నాయకులు, సర్పంచ్, కన్వీనర్లు



జాడలో పథకాలు వివరిస్తున్న నాయకులు, గృహ సారథులు, వలంటీర్లు



జి.సిగడాం: వాండ్రంగిలో పథకాలను వివరిస్తున్న నాయకులు

జగనన్న పాలనలో

ఇంటింటికీ సంక్షేమం

లావేరు: పార్టీలకు కతీతంగా ఇంటింటా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం తాళ్లవలసలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు, మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. లబ్ధిదారుల అనుమతితో ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, సచివాలయాల కన్వీనర్లు సంచాన సత్యనారాయణ, మహంతి శిమ్మినాయుడు, నాయకులు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.



పాలన బాగుంది

జగన్‌బాబు పాలన చాలా బాగుంది. పింఛన్ డబ్బుల కోసం గతంలో కార్యాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చేది. జగన్‌బాబు సీఎం అయ్యాక ఇంటికే వచ్చి పింఛన్ డబ్బులు ఇస్తున్నారు. మంచి పనులు చేస్తున్నారు. ఆయనే మళ్లీ సీఎంగా అయితేనే బాగుంటుంది. జగన్‌బాబు చేసిన మేలును ఎప్పటికీ మరిచిపోలేం.

–లంకలపల్లి సీతయ్యమ్మ, పింఛన్ లబ్ధిదారురాలు, లావేటిపాలెం

దేవుడితో సమానం



నేను నా కుటుంబంతో కలిసి బతుకు తెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయాను. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక స్వగ్రామం లావేటిపాలెం వచ్చాను. సీఎం దయవల్ల ఇళ్లు మంజూరైంది. బిల్లులు కూడా వచ్చాయి. పించన అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన బాగుంది. జగన్ మాకు దేవుడితో సమానం.

– అల్లాడ భాస్కరరావు, లావేటిపాలెం



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఇంటికి స్టిక్కర్లు అతికిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి



శ్రీకాకుళం అర్బన్: గూనపాలెంలో పథకాలు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



గార: శ్రీకూర్మంలో స్టిక్కర్లు అతికిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు



ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎంపురంలో పథకాలు వివరిస్తున్న నాయకులు



గార: కొర్లాంలో పథకాల లబ్ధిని వివరిస్తున్న డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు గొండు కృష్ణమూర్తి



రణస్థలం: కొవ్వాడలో జగనన్నే మా భవిష్యత్ ప్రచారంలో ప్రజాప్రతినిధులు

పార్కింగ్ కష్టాలకు మోక్షం

- ఆర్టీసీ కాంప్లెక్స్‌లో 15 నిమిషాల వరకు ఉచిత పార్కింగ్
- ఆ తర్వాత నామమాత్రపు ఫీజు వసూలు



పార్కింగ్ చేసుకునేందుకు కేటాయించిన స్థలం

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు పార్కింగ్ కష్టాలు తీరనున్నాయి. తమ వారిని సురక్షిత ప్రయాణాల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఎక్కించేందుకు వచ్చిన వారి వాహనాల పార్కింగ్‌కు ఇంత వరకూ ప్రత్యేక సౌకర్యాలు లేవు. దూరప్రాంతాలకు వెళ్లి వచ్చేవారి వాహనాల కోసం మాత్రమే కాంప్లెక్స్‌లో టెండర్ విధానంలో పార్కింగ్ వ్యవస్థ ఉంది. స్థానిక ప్రయాణికులకు మాత్రం 5, 10 నిమిషాలు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వాహనాలు పెట్టుకుంటే మాత్రం ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వచ్చేవి. ఇటువంటి పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న సంస్థ అధికారులు స్థానిక వాహనదారుల కోసం ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో గరిష్టంగా 15 నిమిషాలు వరకూ ఉచితంగా తమ వాహనాలను పార్కింగ్ చేసుకునేలా ఏర్పాట్లు చేసింది. అటుపైన వాహనాలు నిలిపేవారికి నామమాత్రపు ఫీజును కూడా సంస్థ తరపున అధికారికంగా వసూలు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ ఉచిత వాహన పార్కింగ్ సౌకర్యం కోసం కాంప్లెక్స్ ఔట్ గేట్ పక్కన ఖాళీ స్థలాన్ని కేటాయించారు. ఈ పార్కింగ్ సౌకర్యం తక్షణమే అమలులోకి వస్తుందని జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..



శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వచ్చే ప్రయాణికులు తమ వాహనాలను ఉచితంగా కొంత సమయం పార్కింగ్ చేసుకునేందుకు సంస్థ అవకాశాన్ని కల్పించింది. ఆర్టీసీ కాంప్లెక్స్ పరిధిలో బస్సులను వెనుక్కు, పక్కకు నడిపినపుడు ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అందుకే ఇతరుల వాహనాలకు ఇన్నాళ్లూ పార్కింగ్‌కు అవకాశం కల్పించలేదు. అయితే బంధువులను కాంప్లెక్స్‌లో దింపేందుకు వచ్చిన వారి వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు ఆర్టీసీ ఔట్‌గేట్ పక్కన గల ప్రాంతంలో 15 నిమిషాలు పార్కింగ్ చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తున్నాం. 15 నిమిషాలు దాటిన తర్వాత పార్కింగ్ ఫీజు వసూలు చేస్తాం.

– కె.మాధవ్, శ్రీకాకుళం ఒకటో డిపో మేనేజర్

మరోసారి అప్పీల్ చేద్దాం

గార: అంపోలు గ్రామంలో బ్రహ్మగుండం చెరువు పునరుద్ధరణ చేయాలన్న కోర్టు ఆదేశాలపై మరోసారి అప్పీల్ చేద్దామని సమష్టిగా నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో 534/1లోని 16.90 ఎకరాల చెరువును పునరుద్ధరణ చేయాలని హైకోర్టు ఇటీవల తీర్పునిచ్చింది. దీని వాస్తవ పరిస్థితులపై న్యాయనిపుణులు, రాజకీయ నాయకులు, లబ్ధిదారులు ఆదివారం అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ మాజీ ప్లీడర్ ఏ.విజయకుమార్, అప్పలరాజులు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ గొండు వెంకటరమణమూర్తి, వెలమల రమణలు చెరువులో నిర్మిస్తున్న సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలు నిలుపుదల చేయాలని హైకోర్టుకు వెళ్లారని చెప్పారు. భవనాలు నిలుపుదలతో పాటు మిగిలిన తొలగించాలని హైకోర్టు ఆదేశాలివ్వడం, పంచాయతీ సెక్రటరీ సత్యం కోర్టులో రిట్ వేయడంతో పబ్లిక్ లిటిగేషన్ ఇంట్రస్ట్‌గా కేసును మార్చి చెరువును పూర్తిస్థాయిలో పునఃనిర్మాణం చేయాలని ఆదేశాలొచ్చాయని చెప్పారు. చెరువులో ఉన్న సుమారు 180 ఇళ్ల యజమానులకు నోటీసులివ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించిందని తెలిపారు. ఈ ప్రాంతంలో స్థల పట్టాలివ్వడం, ప్రభుత్వ గృహాలు మంజూరు చేయడం కూడా జరిగిందన్నారు. ఇక్కడ 1960కి ముందే జెడ్పీ హైస్కూల్ భవనం, పంచాయతీ భవనం, పశుసంవర్థక శాఖ, ఆరోగ్య ఉప కేంద్రం, హైవేను కళింగపట్నం రోడ్‌కు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు వంటివి ఉన్నాయన్నారు. కోర్టు తీర్పుతో పాఠశాల భవనాలు నిలిచిపోయాయని తెలిపారు. దీనిపై మరోసారి కోర్టుకు వెళ్తామని నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో ఎంపీపీ గొండు రఘురాం, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు గొండు కృష్ణమూర్తి, గొండు కామేశ్వరరావు, ఎంపీటీసీ పాదిలాపు రామజోగి, వెలమల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ మాజీ ప్లీడర్ విజయకుమార్

మహిళలతోనే దేశాభివృద్ధి



విద్యార్థినులతో ఎంపీ, నిర్వాహకులు

శ్రీకాకుళం అర్బన్: మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల వేదికగా శ్రీశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత సదస్సు నిర్వహించారు. ఫౌండేషన్ ద్వారా ఇంటర్ పూర్వ విద్యార్థుల నుంచి పాత పుస్తకాలు సేకరించి ప్రభుత్వ కళాశాల్లో ఉచిత పంపిణీకి సహకరించిన దాతలను అభినందించారు. ఫౌండేషన్ కార్యదర్శి, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ మేనేజర్ టి.మణికంఠరావుకు గౌరవ డాక్టరేట్ వచ్చిన నేపథ్యంలో సత్కరించారు. కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు, ఫౌండేషన్ చైర్మన్ చిందు శ్రీకాంత్, వైస్ చైర్మన్ బంటుపల్లి రాజశేఖర్, మోహనరావు, లయన్స్ క్లబ్ రౌతు శ్రీనివాసరావు, జేసీఐ మణిశర్మ, కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. శివశంకర్, సమాజ విశ్లేషకులు డాక్టర్ మంత్రి వెంకటస్వామి, ఆర్గనైజర్ మాడుగుల సత్యవాణి, నారాయణ విద్యాసంస్థలు ప్రిన్సిపాల్ జగన్నాథం, జిల్ ఫౌండేషన్ సాయి, హెల్పింగ్ హ్యాండ్స్ శ్రీధర్, ఆ నలుగురు సుప్రజ, ఇండియన్ ఆర్మీ కాలింగ్ బి.వి.రమణ, చేయి చేయి కలుపుదాం వినోద్, ఆపద్బాంధవ ఫౌండేషన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మసిగడాంలో గడపగడపకు మన ప్రభుత్వం నేడు

రణస్థలం: మండలంలోని కమ్మసిగడాం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సోమవారం ఉదయం 6 గంటలకు నిర్వహించనున్నట్లు జేసీఎస్ మండల కన్వీనర్ చిల్ల వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ సారథ్యంలో జరిగే ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

ధర్మశాస్తా ఆలయానికి విరాళాలు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని ధర్మశాస్తా దేవాలయానికి పలువురు దాతలు విరాళాలు ఇచ్చారు. పట్నాల కృష్ణారావు, కుమారుడు రవికుమార్ స్వామి 20 బస్తాల సిమ్మెంటు, బలివాడ కృష్ణ రమణారావు స్వామి ఇటుకలు, కె.గురునాథస్వామి రూ.5వేలు అందించారని కమిటీ సభ్యులు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: రిమ్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నపూర్ణ సేవా సంఘం సహకారంతో జోన్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్సు ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం డిపో మేనేజర్ మాధవ్, అసిస్టెంట్ మేనేజర్ రమేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కోఆర్డినేటర్ శివకుమార్, సత్యసాయి యూత్ విభాగం సభ్యులు సురేష్ మాస్టర్, శశికాంత్, వినోద్, ఆదినారాయణ, రాజు, శివ, లిఖిత్, పట్నాయిక్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



ఎచ్చెర్ల: బహుమతులతో విద్యార్థులు

ఎచ్చెర్ల: పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానం పెరుగుతుందని ధర్మవరం శాఖా గ్రంథాలయాధికారి ఎం.చంద్రశేఖరరావు తెలిపారు. ఆదివారం లైబ్రరీలో చిన్నారులకు చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. కథల పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన నిమ్మ మోహనరావు, బట్న కావ్యశ్రీ, సాధు గణేష్, ధర్మవరపు కీర్తిలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సహాయకులు బి.సూర్యనారాయణ పాల్గొన్నారు.



లావేరు: బహుమతులు అందజేస్తున్న లైబ్రేరియన్

లావేరు: వేసవి సెలవుల్లో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని లావేరు, మురపాక శాఖా గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు అన్నారు. గ్రంథాలయాల్లో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు ఎ.గడ్డెయ్య, పి.షణ్ముఖరావు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..!

చిలకపాలెంలోని శ్రీశివానీ ఇంజినీరింగ్ కాలేజ్ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు. ముఖ్య అతిథిగా హాజరైన యాజమాన్య సభ్యులు దుప్పల వెంకటరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నైపుణ్యాలు పెంపొందించుకుని ఉత్తమ శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం అకడమిక్ టాపర్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యాజమాన్య సభ్యులు వీఎంఎం సాయినాథ్‌రెడ్డి, కె.దుర్గాశ్రీనివాస్, జామి సూర్యచంద్ర, పి.దుర్గాప్రసాద్‌రాజు, ప్రిన్సిపాల్ వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

– ఎచ్చెర్ల క్యాంపస్/సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం



విద్యార్థుల విన్యాసం



విద్యార్థినుల నృత్యాలు



డ్యాన్స్ చేస్తున్న యువకులు



ఉత్సాహపరుస్తూ..



విద్యార్థుల సందడి